ఉద్యోగం వచ్చిన యువతికి సర్టిఫికెట్ అందజేస్తున్న డీజీపీ జితేందర్, సీపీ సుధీర్‌బాబు

మహిళలు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

రాచకొండ పోలీస్ నిర్వహించిన మహిళా జాబ్ మేళాలో డీజీపీ జితేందర్

ఉప్పల్, మార్చి 16 (నమస్తే తెలంగాణ): మహిళలు ఇంటికి పరిమితం కాకుండా, తమకున్న నైపుణ్యాలకు మెరుగు పెడుతూ సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని డీజీపీ జితేందర్ సూచించారు. మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా మహిళల కోసం ప్రత్యేకంగా మేగా జాబ్‌మేళాను ఆదివారం నాల్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డీజీపీ జితేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి విధి అని, గృహిణిగా, తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిగా, సోదరిగా ఇలా విభిన్న పాత్రలు పోషిస్తూ పురుషుడి విజయంలోనూ, అతని సుఖ సంతోషాలలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అయితే స్త్రీలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి, వారిలో విభిన్న నైపుణ్యాలను మేధస్సును ఉపయోగించుకొని వారి అర్హతలకు తగిన ఉద్యోగ అవకాశాలు దక్కించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ మహిళలను గౌరవించడం అంటే మనలని మనం గౌరవించుకోవడమే అన్నారు. మహిళలు తమ నైపుణ్యాలను, మేధస్సును ఉపయోగించుకొని తమ స్వశక్తితో జీవించడం ద్వార వారి ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం మరింతగా పెరుగుతాయని, అందుకు దోహదపడేలా ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేశామన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 2800 మంది మహిళలు ఉద్యోగ అవకాశాల కోసం తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగా వారి అర్హతలు, నైపుణ్యాలను బట్టి 2323 మంది ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఈ జాబ్‌మేళకు గొప్ప మనస్సుతో ముందుకొచ్చి విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించిన సైబర్‌సెక్యూరిటీ కౌన్సిల్‌లోని సభ్య కంపెనీలను సీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనరేట్ డీసీపీలు పద్మజ, ఆక్షాంశ్‌యాదవ్, ప్రవీణ్‌కుమార్, అరవింద్‌బాబు, శ్రీనివాసులు, ఉషా విశ్వనాథ్, మనోహర్, నరసింహారెడ్డి, రమణారెడ్డి, శ్యామ్ సుందర్, నాగలక్ష్మిలతో పాటు సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నడిరోడ్డుపైనే పర్మిట్ రూంలు

- ఇష్టానుసారం.. మందుబాబుల అడ్డాలు
- రాత్రయ్యిందంటే వైన్‌షాపుల వద్ద రద్దీ
- అటుగా వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్న సామాన్యులు
- కన్నెత్తి చూడని గస్తీ వాహనాలు

ఎల్బీనగర్‌లోని ఓ వైన్‌షాపు వద్ద ఉన్న బస్‌స్టాప్ వద్దే కూర్చొని మద్యం సేవిస్తున్న దృశ్యం

సిటీబ్యూరో, మార్చి 16 (నమస్తే తెలంగాణ): మద్యం దుకాణాల వద్ద మందుబాబులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మద్యం దుకాణాల పరిసర ప్రాంతాలలో సిట్టింగ్‌లేస్తూ బార్లను తలపించేలా వ్యవహరిస్తున్నారు. చీకటి పడిందంటే చాలు రాత్రి 11 గంటల వరకు ఆయా మద్యం దుకాణాల పరిసర ప్రాంతాలలో మందుబాబులతో కిక్కిరిసిపోతుంటాయి. చాల బార్లకు పర్మిట్ రూమ్‌లు ఉండడంతో, ఆయా దుకాణాల నిర్వాహకులు వాటిని పరిశుభ్రంగా ఉంచరు. దీంతో ఆ మద్యం దుకాణానికి వచ్చే మద్యం ప్రియులు ఆ పరిసరాలన్ని తమ అధీనంలో ఉన్న పర్మిట్ రూమ్ లాంటివే అనే భ్రమలో ఉండిపోతారు. దీంతో ప్రధాన రోడ్లు, సర్వీస్‌రోడ్లు, కాలనీ రోడ్లు, గల్లీలు ఇలా ఎక్కడ పడితే అక్కడ వారు మద్యం బాటిళ్లతో దర్శనమిస్తుంటారు. ఆయా దుకాణాల పరిసర ప్రాంతాలలో ఉండే బస్‌స్టాప్‌లను సైతం మందు బాబులు వదలడం లేదు. ప్రధానంగా నగర శివారు ప్రాంతాలలో ఈ పరిస్థితి ఇంకా విచ్చలవిడిగా ఉంటుంది. నగరంలోను కొన్ని ప్రాంతాలలో మద్యం దుకాణాల వద్ద ఉండే రద్దీ ప్రభావం రోడ్లపైకి వస్తుంది. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని చాల ప్రాంతాలలో మద్యం దుకాణాల వద్ద ఇలాంటి పరిస్థితి ఉన్నా రాత్రి 11 గంటల వరకు కూడా స్థానిక పోలీసులు అటువైపు వెళ్లి కనీసం పెట్రోలింగ్ కూడా చేయని పరిస్థితి కొన్నిసార్లు ఉందంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరి పోలీసులు ఏం చేస్తున్నట్టు ?

రోడ్లపై ఉండే మద్యం దుకాణం పరిసరాలలోని రోడ్లన్ని మందుబాబులు, వారి వాహనాలతో నిండిపోయి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నా స్థానిక పోలీసులు అక్కడ పెట్రోలింగ్ చేస్తే చేస్తారు.. లేదంటే అటూ వైపు కూడా కన్నెత్తి చూడరు. పోలీసులు ఎక్కువగా అటు వైపు వస్తున్నారంటే వచ్చే గిరాకీపై ప్రభావం పడుతుందని కొంత మంది మద్యం దుకాణాల యజామాన్యాలు స్థానిక పోలీసులకు నెలవారీగా మాముళ్లు ఇస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీంతో రాత్రి 11 గంటల వరకు ఆయా మద్యం దుకాణాల వద్ద ఎదైనా గొడవ జరిగితేనే వెళ్లాలని, రద్దీ విషయం ఎవరైనా ఫిర్యాదు చేసినా అంతగా పట్టించుకోకుండా తేలికగా తీసుకుంటారనే విమర్శలు విన్పిస్తున్నాయి. రాత్రి 11 గంటల తరువాతనే అటు వైపు పెట్రోలింగ్ వాహనాలు వస్తుంటాయని స్థానికులు చెబుతున్నారు. రోడ్లపై మద్యం సేవిస్తూ సామాన్యులను, మహిళలను ఇబ్బందులకు గురిచేసే మద్యం బాబులు, వారిని ప్రోత్సహించే మద్యం దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీసులపై సైతం ఉన్నతాధికారులు నిఘా పెట్టాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

శివారులలో మరింత రద్దీ...!

జీడిమెట్ల, మియాపూర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్, బాలాపూర్, హయత్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్ ఇలా నగరం చుట్టూ ఉన్న ప్రాంతాలలో ఈ పరిస్థితి నెలకొంది. నగరంలో మద్యం దుకాణాల పరిసరాలలో కార్లతో కిక్కిరిసిపోతుంటాయి. ఇలా మద్యం దుకాణం పరిసరాలలో మందుబాబులతో నిండిపోవడంతో అటువైపు నుంచి రాకపోకలు సాగించే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థాని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులలో ఉండే మద్యం దుకాణాల పరిసరాల నుంచే కాలనీలలోకి వెళ్లే రూట్లు ఉంటాయి. దీంతో చాల వరకు కాలనీలలోకి వెళ్లే వారు మద్యం దుకాణాల పరిసరాల నుంచి రాకపోకలు సాగించాల్సి ఉండడంతో మందుబాబుల మద్యలో నుంచే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదంటూ సామాన్య ప్రజలు వాపోతున్నారు. కొన్ని చోట్ల మద్యం దుకాణాల పరిసరాలలో ఉండే బస్‌స్టాప్‌లను సైతం మద్యం బాబులు తమ అధీనంలోకి తీసుకొని అక్కడ సిటింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారు. మద్యం దుకాణాలకు ప్రభుత్వం పర్మిట్ రూమ్‌లను ఇచ్చినప్పుడు రోడ్డుపై మద్యం తాగే వారిని దుకాణదారులే హెచ్చరించాలి. కానీ తమ వద్దకు వచ్చే కస్టమర్లకు ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వడంతో గిరాకీ ఎక్కువగా ఉంటుందనే ఆయా దుకాణదారులు చూసీచూడనట్టు ఉంటున్నారు.

డంక్ అండ్ డ్రైవ్‌లో 315 కేసులు

సిటీబ్యూరో, మార్చి 16 (నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వాహనదారులపై సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపిన 315మంది మందుబాబులను సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేశారు. పట్టుబడిన వారిలో 233మంది ద్విచక్రవాహనదారులే ఉండడం గమనార్హం. కాగా 5మంది త్రిచక్రవాహనదారులు, 71 మంది నాలుగు చక్రాల వాహనదారులు, 6 మంది భారీ వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన వాహనదారులందరినీ న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు.

కస్టమర్ కేర్ అంటూ.. సైబర్ మోసం

బంజారాహిల్స్,మార్చి 16: అమేజాన్‌లో తీసుకున్న టీ షర్ట్‌ను ఎక్స్‌చేంజ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో కస్టమర్ కేర్ అంటూ ఫోన్ చేసి విశ్రాంత ఉద్యోగి అకౌంట్‌నుంచి సైబర్ నేరగాళ్లు డబ్బులు కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నెం 10లోని స్రవంతినగర్‌లో నివాసం ఉంటున్న విశ్రాంత ఐడీఎల్ ఉద్యోగి జి.రామకోటేశ్వర్‌రావు ఇటీవల ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టీ షర్ట్‌ను ఎక్స్‌చేంజ్ చేసుకునేందుకు ఆమేజాన్ కస్టమర్ కోసం ప్రయత్నించాడు. దీంతో అతడికి గుర్తుతెలియని వ్యక్తి పోన్ చేసి తాను అమెజాన్ కస్టమర్ కేర్ నుంచి మాట్లాడుతున్నానని పరిచయం చేసుకున్నాడు. టీ షర్ట్ ఎక్స్‌చేంజ్ కోసం వివరాలు సేకరిస్తున్నట్లు నమ్మించి రామకోటేశ్వర్‌రావు బ్యాంకు ఖాతానుంచి రూ.34,900 కాజేశాడు. ఈ మేరకు బాధితుడు ఆదివారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అది సాధారణ ల్యాండింగే...

అత్యవసర ల్యాండింగ్‌పై జీఎమ్మార్ అధికారుల వివరణ

శంషాబాద్ రూరల్, మార్చి 16 ః సాంకేతిక సమస్యతో ఎయిర్ ఏషియా విమానంతో ల్యాండ్ అయిన ఘటనపై శంషాబాద్ విమానాశ్రయ అధికారులు వివరణ ఇచ్చారు. అత్యవసర ల్యాండింగ్ జరిగిందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని అది పూర్తిగా సాధారణ ల్యాండింగేనని స్పష్టం చేశారు. కౌలాలంపూర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన విమానంలో గాల్లో ఉండగానే సాంకేతిక సమస్యను గుర్తించి ఫైలెట్ శంషాబాద్ ఏటీసీ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఏటీసీ అధికారులు ఎయిర్ ఏషియా విమానం ల్యాండింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పైలెట్ సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 73 మంది ప్రయాణికులు ఉన్నారు. ఎలాంటి ఇబ్బందులు తల్లెత్తకుండా సురక్షితంగా ల్యాండింగ్ చేయడంతో ఆటు ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఈ ల్యాండింగ్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ అంటూ జరిగిన ప్రచారాన్ని విమానాశ్రయ అధికారులు ఖండించారు.

వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టడంతో...

కాచిగూడ, మార్చి 16: వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. డీఎస్ఐ జి.సురేశ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జియాగూడ ప్రాంతానికి చెందిన దుర్గేశ్ కుమారుడు పెద్ద గోల్లోల్ల తుకారం(29) వృత్తిరీత్యా సాఫ్ట్ వేర్ ఉద్యోగి. ఆదివారం తుకారాం జియాగూడ నుంచి ఉప్పల్లోని పీర్జాదిగూడకు వెళుతుండగా మార్గమధ్యంలోని గోల్నాకలోని అంబిక వైన్స్ సమీపంలో వెనుక నుంచి వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో తుకారాంను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దావకానాకు తరలించారు. వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులో తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

బాలుడిని బలిగొన్న బస్సు

పీర్జాదిగూడ మార్చి 16: క్రికెట్ బాల్ కొనుక్కోవడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బాలుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్కేసర్ మండలం కాచవాన సింగారం గ్రామం పరిధిలోని కాంతి దీపి కాలనీలో నివాసం ఉంటున్న పర్రె గోపి కుమారుడు అక్షిత్(13) స్థానికంగా ఓ ప్రైవేట్ కళాశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో తన పెదనాన్న కొడుకు అభిలాష్‌తో కలిసి క్రికెట్ బాల్ కొనుక్కోవడానికి స్కూటీపై పర్వతాపురం వైపు వెళుతుండగా పోచమ్మ గుడి సమీపంలోకి రాగానే ఎదురుగా దూసుకువస్తున్న ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కింద పడిపోయారు. వెనకాల కూర్చున్న అక్షిత్ బస్సు ముందు టైర్ కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

పిచ్చుకల దాహం తీర్చేందుకు

హయత్‌నగర్ వద్దనున్న మహవీర్ హరిణ వనస్థలిలో పిచ్చుకలు, పిట్టలు, ఇతర పక్షుల కోసం దాహార్తిని తీర్చేందుకు యూత్‌ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ సభ్యులు 20 మంది కలిసి 60 నీటి గిన్నెలను ఉంచారు. వేసవి కాలంలో పక్షులకు నీటి కొరత ఇబ్బంది తప్పించేందుకు అనుగుణంగా మట్టితో చేసిన నీటి గిన్నెల్లో నీళ్లు నింపి చెట్ల కొమ్మలకు కట్టి ఉంచారు.

భార్యను సజీవదహనం చేసిన భర్త

మృతి చెందిన రేఖ (ఫైల్)

గోల్నాక, మార్చి 16: అనుమానం పెనుభూతమైంది. అది మనస్సులో ఉంచుకొని కట్టుకున్న భార్యను పెట్రోలు పోసి నిప్పంటించి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఈ దారుణ ఘటన అంబర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్ పేట పటేల్ నగర్ బిలాల్ మజీదు బస్తీకి చెందిన నవీన్(32), రేఖ (28) భార్యాభర్తలు. వీరికి ఆరేండ్ల క్రితం వివాహం కాగా,కుమారుడు (5), కుమార్తె (3) ఇద్దరు సంతానం ఉన్నారు. నవీన్ స్థానికంగా స్క్రాప్ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తుంటాడు. కొన్నాళ్లపాటు సాఫీగా సాగిన వీరి కాపురంలో కలతలు చెలరేగాయి. గత కొన్ని నెలలుగా భార్యపై అనుమానంతో తరచూ తాగివచ్చి తరచూ కొడుతూ గొడవకు దిగే వాడు. ఇటీల పెద్దలు సర్దిచెప్పడంతో మళ్లీ కలిసి ఉంటున్నారు. అయినా భార్యపై అనుమానం పెంచుకొన్న నవీన్ తరచూ వేధించసాగాడు. గత సోమవారం రాత్రి ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో కోపోద్రిక్తుడైన నవీన్ తన బైక్‌లో ఉన్న పెట్రోల్ తెచ్చి భార్య రేఖపై పోసి నిప్పంటించాడు. ఒక్కసారిగా మంటలు, పొగ వ్యాపిం చడంతో మంటలను ఆర్పివేసి.. బాధితురాలు రేఖ తల్లి దండ్రులకు ఫోన్ చేసి మీ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడిందని స్థానిక దవాఖానకు తరలిస్తున్నామని నమ్మించే ప్రయత్నం చేశాడు. స్థానిక దవఖానాలో చికిత్స పొందుతున్న రేఖ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది.బాధితురాలి తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు భర్త నవీన్‌ను అరెస్ట్ చేసి...దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ ఎమర్జెన్సీ అంటూ డబ్బులడిగి...

- ఓ కంపెనీ ఉన్నతాధికారికి 10 లక్షలు టోకరా
- లింక్డిన్‌లో పరిచయంతో సైబర్ మోసం

సిటీబ్యూరో, మార్చి 16 (నమస్తే తెలంగాణ): సోషల్ మీడియాలో కాస్త పరిచయమైతే చాలు..ఉన్నత చదువులు చదివిన వాళ్లు, మంచి ఉద్యోగాలు చేస్తున్నవాళ్లు.. సైబర్‌నేరగాళ్ల వలలో పడిపోతున్నారు. అవతలి వ్యక్తిని ప్రత్యక్షంగా చూడకున్నా వాళ్లు చెప్పిన వివరాలన్నీ నిజమేనని గుడ్డిగా నమ్మి లక్షలు పోగొట్టుకుంటున్నారు. ఇలా ఓ సైబర్ దొంగను నమ్మి నగరానికి చెందిన ఓ కంపెనీ సిస్టమ్ అడ్మిన్ ఏకంగా 10 లక్షలు సమర్పించుకున్నాడు. ఒక మల్టీనేషనల్ కంపెనీలో సిస్టమ్ అడ్మిన్‌గా పనిచేస్తున్న బాధితుడికి, 2024 డిసెంబర్‌లో లింక్‌డిన్ ప్లాట్ ఫాంలో ఓ సైబర్ దొంగ పరిచయమయ్యాడు. తనను తాను సీనియర్ అనలిస్ట్‌గా పరిచయం చేసుకున్నాడు. ఫలానా కంపెనీలో పని చేస్తున్నానంటూ తన పేరు సహర్షారెడ్డి అంటూ నకిలీ వివరాలు చెప్పాడు. ఇదంతా నిజమేనని బాధితుడు నమ్మి అతనితో రోజూ ఆన్‌లైన్ లో మాట్లాడేవాడు. ఆ తరువాత ఒక రోజు సహర్షారెడ్డి టెన్షన్‌లో ఉన్నానని, తమ తల్లి, సోదరుడు ఇద్దరు దవాఖానాలో చేరారని, మెడికల్ ఎమర్జెన్సీలో ఉన్నానంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. తనకు ఆర్థిక సహాయం కావాలంటూ కోరాడు. ఇదంతా నిజమని నమ్మిన బాధితుడు గత ఏడాది డిసెంబర్ 27వ తేదీ నుంచి ఈ ఏడాది జనవరి 20వ తేదీ వరకు దఫ దఫాలుగా రూ. 10,57,270 తన వద్ద ఉన్న డబ్బుతో పాటు తన స్నేహితుల క్రెడిట్ కార్డులు ఉపయోగించి అతనికి డబ్బులు డిపాజిట్ చేశాడు. అతను ఇంకా డబ్బు కావాలంటూ అడుగుతుండడంతో అనుమానం వచ్చింది. బ్యాంకు మేనేజర్‌తో ఈ విషయంపై చర్చించడంతో ఇదంతా సైబర్ క్రైమ్ అని, ముక్కు మొఖం తెలియని వారితో ఇలాంటి లావాదేవీలు చేస్తున్నారంటూ అనుమానాలు వ్యక్తం చేశాడు. ఆ తరువాత బాధితుడి గుర్చి ఆరా తీయడంతో అదంతా నిజమేనని, పక్కాప్లాన్‌తో సోషల్‌మీడియా వేదికగా తననకు సైబర్‌ఛీటర్ మోసం చేశాడని గుర్తించి రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సంపు శుభ్రం చేస్తూ..



పీర్జాదిగూడ మార్చి 16: నీటి సంపును శుభ్రం చేస్తున్న క్రమంలో ఊపిరి ఆడక యువకుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ మల్లికార్జున నగర్ కాలనీలో నివాసం ఉంటున్న పల్లె శ్యామల కుమారుడు గణేష్(19)నగరంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. అయితే ఆదివారం మధ్యాహ్నం సమయంలో తన ఇంటి యజమాని నీటి సంపును శుభ్రం చేయమని అడగడంతో సంపులోకి దిగిన గణేష్ శుభ్రం చేస్తున్న క్రమంలో శ్వాస ఆడక మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

మద్యం మత్తులో భార్యను బస్సు కిందకు తోసిన భర్త

భార్యకు తీవ్ర గాయాలు....

శంషాబాద్ రూరల్, మార్చి 16 ః మద్యం మత్తులో భార్యను భర్త బస్సు కిందకు తోసిన సంఘటన శనివారం ఆర్ధరాత్రి శంషాబాద్ పట్టణంలో జరిగింది. స్థానికులు ,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద నడుస్తున్న బస్సు కిందకు భార్యను భర్త తోసివేయడంతో ఆమెకు తీవ్ర గాయాలైనయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడి చేరుకున్న పోలీసులు గాయాలైన పద్మను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన బందన్న, పద్మ దంపతులు గత కొతకాలం క్రితం బతుకు దేరువు కోసం శంషాబాద్ మున్సిపాలిటీలోని రాళ్లగూడలో నివాసముంటు కూలీపని చేస్తు జీవనం సాగిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో భార్యభర్తలు ఇద్దరు స్వగ్రామానికి వెళ్లడం కోసం శంషాబాద్ బస్‌స్టాండ్‌కు వచ్చారు. మద్యం మత్తులో ఉన్న భర్త బందన్న భార్యను నడుస్తున్న బస్సుకిందకు తోసేశాడు. దీంతోబస్సు ముందు టైర్ల కింద పద్మపడడంతో ఆమెకు చేతిపూర్తిగా నుజ్జునుజ్జు అయింది. వెంటనే స్థానికులు భర్తను దోహశుద్ధిచేసి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్‌జీఐఏ పోలీసులు తెలిపారు. కాగా, అక్కడే ఉన్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చినా రాకపోవడంతో వారు 100కు సమాచారం ఇచ్చారు. కొద్దిసేపట్టికి సంఘటన స్థలానికి చేరుకున్న ఇద్దరు కానిస్టేబుల్స్ ఎవ్వరు 100కు సమాచారం ఇచ్చారమిచ్చారని అడిగితే అక్కడ ఉన్న ఓ వ్యక్తి తాను ఇచ్చానని చెప్పడంతో అతడిపై ఓవరాక్షన్ చేయడంతో పాటు మరోసారి 100కు డయల్ చేస్తే ఊరుకునేదిలేదు. కేసులు పెడుతామని హెచ్చరించారు. దీంతో పాటు బూతుమాటలు తిట్టిన్నట్లు స్థానికులు తెలిపారు.

బంధువుల ఇంటికి వెళ్లి వచ్చేసరికి చోరీ

పోచారం,మార్చి16ః పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడలోని మక్త గ్రామంలో పోగుల చంద్రారెడ్డి ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉండే ధరావత్ మౌనిక (25)శనివారం సాయంత్రం సమీపంలోని తన తల్లి ఇంటికి వెళ్లి తిరిగి వచ్చే సరికి ఇంటికి వేసిన తాళం తొలగించి చోరీ జరిగినట్లు గుర్తించి పోచారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు వెళ్లి పరిశీలించగా ఇంట్లోని అల్మారాలో దాచిన 11 తులాల బంగారపు గొలుసు,11 తులాల నాలుగు బంగారు ఉంగరాలు,13 తులాల వెండి వస్తువులు,కొంత నగదు చోరీ చేసినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు జరుపుతున్నారు.

సిమ్మింగ్ పూల్‌లో వ్యక్తి మృతి

బడంపేట్, మార్చి 16: స్విమ్మింగ్ పూల్ లో ఓ వ్యక్తి మృతి చెందాడు. మీర్ పేట్ సీఐ నాగరాజు కథనం ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం రాచలపల్లె గ్రామానికి చెందిన హసన్ అనే వ్యక్తి జెఎస్‌ఆర్ స్విమ్మింగ్‌పూల్ కు వెళ్లాడు. ఈత కోసమని పూల్‌లో దూకడంతో తలకు తీవ్ర గాయం కావడంతో నవీన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హసన్ మృతి చెందినట్లు సిఐ నాగరాజు తెలిపారు. హసన్ టిఫిన్ మాస్టర్ మాస్టర్‌గా పని చేస్తున్నాడు. జెడ్పీ రోడ్డులో ఉన్న స్వస్తిక్ టిఫిన్ సెంటర్ నడిపిస్తుంటాడు. కాగా ఈ మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. స్విమ్మింగ్ పూల్ లకు ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్నట్లు తెలుస్తోందన్నారు.

చట్టాల్లోని లొసుగులే భూ సమస్యలకు కారణం

రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్లారెడ్డి

చిక్కడపల్లి, మార్చి 16: చట్టంలోని లొసుగులే భూ సమస్యలకు ప్రధాన కారణమని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. ఐలూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటు పార్థసారథి రచించిన "తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు" పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరై సారంపల్లి మల్లారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాల్లో ఉన్నా లొసుగులు ప్రజలకు మరణ శాపంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాం హయాంలో 1940లో జరిగిన భూ సర్వే తర్వాత ఇప్పటి వరకు సర్వే జరగలేదని పేర్కొన్నారు. ఫలితంగా భూ హక్కులకు సంబంధించి అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతూనే ఉ న్నాయని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న భూ సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి తెలంగాణలో భూ చట్టాల పరిణామక్రమం ధరణి, భూ భారతి చట్టాలు అనే పుస్తకాన్ని పార్థసారథి తీసుకురావడం హర్షణీయమని పేర్కొన్నారు.ఐలూ నాయకులు ఎన్.వెంకటేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ . ఆర్టీఐ యాక్టివిస్ట్ ఎం.శ్రీనివాస్ . మూర్తి, న్యాయవాది సి. రాంచంద్రారెడ్డి, రాధేశ్యాం, రోజు, డి.ప్రవీణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

PLOT FOR SALE



★మంచి అవకాశం: యాదగిరిగుట్ట మండల పరిధిలో DTCP వెంచర్ నందు గజం కే. 8,999/- యాదాద్రి - మాసాయిపేట మెయిన్ రోడ్ ఫేసింగ్ వెంచర్. పదిరోజుల్లో పూర్తిగా డబ్బులు చెల్లించిన వారికి ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర: 9948047653. NT-329226

★ORR Exit No: 10, నాగోల్, పసుమాముల, తారామతిపేట్‌కు దగ్గరలో HMDA, RERA Approved Plots గజం: 12,900/- మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9392164556. NT-330575

LOST OF DOCUMENTS

I, BRUNGI NAVEEN KUMAR S/o. BRUNGI VENKATESH, H.No: 3-7-165, Sai Baba Temple, Mansoorabad, Hyderabad. I have lost my Original Sale deed Document No: 721/1997, Syno: 520, 521 and 522, Nadergul Village, Balapur Mandal, R.R.Dist, TS. Lost by me on 12-02-2025, while I was traveling from Koti to L.B. Nagar on bus, If any one found Please Contact to me on 7989452313

RENTAL PROPERTY

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

WANTED

jobs Apply Now!

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329224

CHANGE OF NAME

★I, VASAN SIVASANKARA NARAYANAN SUNDARAM alias VASAN SUNDARAM S/o. SUNDARAM R/o F.No. I-10 Floor 3 Sunway Opus Grand Neville Ameenpur Sangareddy Telangana-502032 changed my name to VASAN SUNDARAM. NT-jella

★I, VARANASI SREEDEVI, R/o. F.No. 503, AISHWARYA MANSION, North Kamala Nagar, ECIL, RCK- Medchal-062, TS. Changed My Name As SRIDEVI KONDUBHATLA W/o. KRISHNA MOHAN KONDUBHATLA. NT-330905

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | ఉప్పల్, తార్నాక : 9182777209 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205